

ప్రశాంతంగా జెండా పండుగ జరుపుకోవాలి : డిఎస్‌పి

విలేకరుల సమావేశంలో డిఎస్‌పి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ ఈనెల 14న గూడూరు పట్టణంలో నిర్వహించనున్న జెండా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని గూడూరు డిఎస్పీ సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గూడూరు పట్టణంలోని ద్వారక మాయి ఫంక్షన్ హాలులో జెండా కమిటీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెండా ఉత్సవ కమిటీ నిబంధనలను అనుసరించి జరుపుకోవాలని , ఎటువంటి అల్లర్లకు తావు లేకుండా కమిటీ సభ్యులు చూసుకోవాలని తెలిపారు. ఎవరి పరిధిలోని జెండా లో ఎటువంటి ఆటంకాలు జరిగిన కమిటీ సభ్యులదే బాధ్యత అని పేర్కొన్నారు. రౌడీ షీటర్లు అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సి.ఐ లు హాజరత్ బాబు , వెంకటేశ్వర్లు , ఎస్.ఐ పవన్ కుమార్ , జెండా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హంతకుని ఇంటి ముందు మృతదేహం, పోలీసుల బందోబస్తు

బొప్పరాజుపల్లిలో ఉద్రిక్తత

హంతకుని ఇంటిముందు మృతదేహంతో ఆందోళన

గట్టి బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీస్ శాఖ

మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్

ప్రజాశక్తి -రామచంద్రాపురం

రెండు కుటుంబాల మధ్య చిన్నపాటి వివాదం హత్యకు దారితీసింది.. దీంతో మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని, హంతకులను కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు హంతకుని ఇంటి ముందు మంగళవారం సాయంత్రం మృతదేహంతో నిరసన తెలిపారు. అంత్యక్రియలు బుధవారం ఉదయం జరగనుండడంతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో బొప్పరాజుపల్లిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వివరాలిలా ఉన్నాయి.

తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం, అనుపల్లి పంచాయతీ బొప్పరాజుపల్లి గ్రామంలో హంతకుడు అంబారపు సిద్దిక్ ఇంటిముందు మహమ్మద్ రఫీ మతదేహాన్ని పెట్టి గ్రామస్తులు కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. గత గురువారం రాత్రి బొప్పరాజు పల్లి గ్రామంలో అంబారపు మహమ్మద్ రఫీ, అంబారపు సిద్దేక్, అంబారపు ఖాదరవల్లి కుటుంబాల మధ్య చిన్నపాటి వివాదం చెలరేగింది. దీంతో సిద్దేక్, మహమ్మద్ రఫీ తలపై కర్రతో కొట్టడంతో తలకు తీవ్ర గాయం అయ్యింది. మహమ్మద్ రఫీ స్పృహ కోల్పోయి ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. స్థానికులు వైద్య చికిత్స కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు స్విమ్స్‌కు రెఫర్ చేయడంతో స్విమ్స్‌లో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మతి చెందారు. స్థానిక పోలీసులు హత్యాయత్నం కేసుగా కేసు నమోదు చేసి నిందితులైన అంబారపు సిద్దిక్, అంబారపు ఖాదరవల్లిలను (ఎర్ర సాహెబ్) అరెస్టు చేసి ఆదివారం రిమాండ్ కు తరలించారు. కానీ హత్యకు గురైన మహమ్మద్ రఫీ కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించేది లేదని గ్రామస్తులు భీష్మించుకున్నారు. దీంతో చంద్రగిరి సీఐ రాజశేఖర్. ఆర్సిపురం ఎస్ఐ గిరిబాబు బొప్పరాజుపల్లి గ్రామంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ గ్రామస్తులు, మతుని బంధువులు మహమ్మద్ రఫీ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని ఆందోళనకు దిగారు. మతుడు మహమ్మద్ రఫీ అందరివాడు, వివాద రహితుడు కావడంతో బొప్పరాజు పల్లి గ్రామం ప్రజలు శోకసముద్రంలో మునిగిపోతున్నారు. స్థానిక పోలీసులు కేసును హత్యగా మార్చినట్లు స్థానిక పోలీసులు తెలియజేశారు. ముఖ్యంగా మతుడు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కావడంతో పాలకపక్షం, ప్రతిపక్షాలు ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపమని పోలీసులను హెచ్చరించారు. బుధవారం చంద్రగిరి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి వారి కుటుంబ సభ్యులు ఉదయం 10 గంటలకు చేరుకుని దహన క్రియలు పూర్తి అయ్యేంతవరకు ఉండి, మహమ్మద్ రఫీ మతదేహానికి ఘన నివాళులు అర్పించనున్నారు. హంతకుడు వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన వ్యక్తి కావడంతో పోలీసులు కొంతమేరకు సహాయ సహకారాలు అందిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. మహమ్మద్ రఫీ హంతకులను కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

అభివృద్ధి నిరోధకంగా బిజెపి: సిపిఎం

సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుపతి నగరంలో బిజెపి అభివృద్ధి నిరోధకంగా తయారైందని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఓ ప్రకటనలో విమర్శించారు. తిరుపతి నగరాభివద్ధికి టీటీడీ బడ్జెట్లో ఒక శాతం నిధులు కేటాయించడాన్ని తప్పుపడుతూ, పారిశుధ్యానికి కార్మికులను కేటాయించడాన్ని విమర్శిస్తూ బిజెపి చేసిన ప్రకటనపై స్పందించారు. చిన్న ప్రాంతంగా ఉన్న తిరుపతి లాంటి నగరంపై రోజుకు రెండు లక్షల మందికి పైగా ప్రజలు వస్తుంటే ఎంతటి ఒత్తిడి ఉంటుందో శాస్త్రీయ పరిశీలన చేస్తే అర్థమవుతుందని అన్నారు. టీటీడీ కేంద్రంగా అభివృద్ధి చెందిన తిరుపతి నగరం టీటీడీ ఆధారంగా మరింత బలపడడం వల్ల ప్రజలకు, భక్తులకు మేలు జరుగుతుందని అన్నారు. మాధవసేవే మానవసేవగా ప్రతినిత్యం ప్రచారం చేస్తున్న టిటిడి చెంతన మానవులకు చేస్తున్న మేలుపై బిజెపి అమానవీయంగా వ్యవహరిస్తోందన్నారు. విద్య, వైద్యం, పారిశుద్ధ్యం తదితర ప్రజోపయోజనమైన పనుల నిర్వహణకు టీటీడీ నిధులు వినియోగించాలని యాక్ట్ 30/1987 లో స్పష్టంగాఉన్నా బిజెపి నేతలు ఎందుకు యాగీ చేస్తున్నారో తిరుపతి ప్రజలకు వివరణ ఇవ్వాలని కోరారు. గతంలో గరుడ వారధి విషయంలోనూ, భూగర్భడ్రైనేజీ సందర్భంగానూ అడ్డుపడ్డారని గుర్తు చేశారు. తిరుమల వెంకన్నపై బిజెపి భక్తులకు విశ్వాసం ఉంటే తిరుమల లడ్డుపై, కాటేజీలపై వేస్తున్న జీఎస్టీ ని రద్దు చేయాలని కోరారు. బిజెపి అధికారంలోకి వచ్చాక తొమ్మిదిన్నర ఏళ్లలో తిరుమల అభివద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూపాయి సాయం చేశారా? అని ప్రశ్నించారు. రాయలసీమ లాంటి వెనుకబడిన ప్రాంతంలో తిరుమల ఆలయం ఓ వరంలా తిరుపతి ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతుంటే, బిజెపి నేతలు అడ్డగోలు వాదనలకు అర్థం ఏమిటి? అని ప్రశ్నించారు. టీటీడీ నిధులు అనవసరంగా కళ్యాణ మండపాలు, ఇతర రూపాలలో దేశమంతటా విచ్చలవిడిగా ఖర్చు పెడుతుంటే మాట మాట్లాడని పెద్ద మనుషులు, తిరుపతి అభివృద్ధికి ఖర్చు చేసే నిధులపై వితండవాదం చేయటం తిరుపతి ప్రజలను అవమానించడమేనన్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లోనూ, నరేంద్ర మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనూ టీటీడీ నిధులతో నిర్మాణాలు ఎందుకు చేపట్టాలని ప్రశ్నించారు. ప్రతి టిటిడి బోర్డులో బిజెపి సానుభూతి పరులు, బిజెపి ప్రజా ప్రతినిధులు ఉన్నారని వారు నిర్ణయాలు చేస్తారు, వీరు బయట యాగీ చేస్తారు? ఇది ఎవరిని మోసగించడానికని ప్రశ్నించారు. బిజెపి తప్పుడు విధానాలను తిరుపతి నగర ప్రజలు ముక్త కంఠంతో ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

15 నుంచి శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

టిటిడి, ప్రభుత్వ ఉన్నతాధికారులతో ఈవో సమీక్ష

కలెక్టర్, ఎస్పీలతో కలిసి బ్రహ్మోత్సవాలపై ఈవో సమీక్ష

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబరు 15 నుంచి 23వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి తెలిపారు. మంగళవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో జిల్లా కలెక్టర్ వెంకట్రమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డితో కలిసి ఈవో బ్రహ్మోత్సవాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ అక్టోబరు 14వ తేదీ అంకురార్పణతో ప్రారంభం కానున్న ఈ ఉత్సవాలకు టీటీడీలోని అన్ని విభాగాలు సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన చెప్పారు. అక్టోబరు 19న గరుడసేవ, 20న పుష్పక విమానం, 22న స్వర్ణరథం, అక్టోబర్ 23న చక్రస్నానం నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో వయోవద్ధులు, దివ్యాంగులు, సంవత్సరం లోపు చిన్నపిల్లల తల్లిదండ్రుల ప్రత్యేక ప్రవేశ దర్శనాలను రద్దు చేసినట్లు ఈవో చెప్పారు. 19న గరుడసేవ సందర్భంగా ఆ రోజు ద్విచక్ర వాహనాలను అనుమతించరన్నారు. "గరుడసేవనాడు గరుడ వాహనాన్ని వీక్షించేందుకు ముందు రోజు రాత్రి నుండే అసంఖ్యాకంగా భక్తులు గ్యాలరీలలో వేచి ఉంటారన్నారు. కావున భక్తుల సౌకర్యార్థం గరుడ వాహనాన్ని ముందుగా ప్రారంభించేందుకు సాధ్యాసాధ్యాలను అర్చకులతో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు" ఆయన తెలిపారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ నవరాత్రి బ్రహ్మోత్సవాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించడానికి టీటీడీతో సమన్వయం చేసుకొని అన్ని ప్రభుత్వ విభాగాలు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, సిఈ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బి.ఫార్మసీ విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వాలి

ప్రజాశక్తి - క్యాంపస్ :

ఎస్వీ యూనివర్సిటీలో బీ.ఫార్మసీ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలని ఐక్య విద్యార్థి సంఘాలు ఆందోళన చేశాయి. టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి ఆర్కే నాయుడు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాధవ కష్ణ ,ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున, గిరిజన నవ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ నాయక్ మాట్లాడుతూ బి ఫార్మసీ విద్యార్థులకు సెమిస్టర్ కి 95 రోజులు జరగాల్సిన క్లాసులు 45 రోజులు జరిపి 75శాతం హాజరు ఉండాలని యూనివర్సిటీ అధికారులు నిబంధనలు పెట్టడం చాలా దారుణం అన్నారు. విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా వారిని మానసికంగా ఇబ్బంది పెడుతున్నారన్నారు. విద్యార్థులు ఉన్నతాధికారులకు విన్నవించుకున్నా సమస్యను పట్టించుకోలేదన్నారు. బీ.ఫార్మసీ విద్యార్థులకు సరైన మౌలిక వసతులు, సరైన బోధనా సిబ్బంది ల్యాబులు, కెమికల్స్ పరికరాలు లేవని, ప్రిన్సిపాల్ పర్యవేక్షించకపోవడం చాలా దారుణమనీవాపోయారు. నేతలు నాగేంద్ర, చంద్రశేఖర్, భీష్మ ,గణేష్ రామంజిపాల్గొన్నారు.

శివయ్య సేవలో కేసీఆర్ సతీమణి

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సతీమణి కె.శోభారావు దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి కుటుంబ సభ్యులు, ఆలయ అధికారులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఆయన తనయులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి సతీమణి శ్రీవాణి, కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి, కుమారుడు బియ్యపు ఆకర్షరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



టిటిడితో సింఘానియా గ్రూప్ ఒప్పందం

నవీ ముంబైలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం

టీటీడీ, సింఘానియా గ్రూప్ మధ్య అవగాహన ఒప్పందం

ప్రజాశక్తి - తిరుమల

నవీ ముంబైలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి మంగళవారం తిరుమలలోని సింఘానియా గ్రూప్‌తో ఎంఓయూ కుదుర్చుకుంది. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి, రేమండ్ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ హరి సింఘానియా సమక్షంలో ఈ మేరకు ఒప్పందం జరిగింది. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ, ముంబాయి ఉల్వే ప్రాంతంలో మహారాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 10 ఎకరాల భూమిలో రూ.70 కోట్లతో శ్రీవారి ఆలయాన్ని నిర్మించేందుకు దాత ముందుకు వచ్చారని తెలిపారు. ఈ ఆలయ నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించి ఏడాది కాలంలో పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఈ నాగేశ్వరరావు, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, డిప్యూటీ ఈవో (డోనర్ సెల్) సెల్వం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వేమన పద్య పోటీలు

విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఒ.వెంకటరమణ

ప్రజాశక్తి- రేణిగుంట

రేణిగుంట పట్టణంలోని వేమన విజ్ఞాన కేంద్రం, బాలోత్సవ్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం స్థాయిలో వేమన పద్య పోటీలను రేణిగుంట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో ముఖ్య అతిథులుగా ఆలిండియా రేడియో మాజీ డైరెక్టర్ మల్లేశ్వర రావు, బాలోత్సవ్ అధ్యక్షులు నడ్డి నారాయణ, ప్రధానోపాధ్యాయురాలు విష్ణువర్ధనంలు సంయుక్తంగా పారంభించారు. ఈ సందర్భంగా నడ్డి నారాయణ మాట్లాడుతూ పద్యం తెలుగువారికి మాత్రమే ప్రత్యేకం అన్నారు. వేమన పద్యం శ్రమ పట్ల గౌరవం, హేతువాద భావాలతో వైతాళికుడు అయ్యాడన్నారు. జడ్జిలుగా కడివేటి మునిరత్నం, ఆమూరి సుబ్రహ్మణ్యం, మునిరామయ్య, ఇమామ్, మల్లేశ్వర రావు, బి.వెంకట రమణ వ్యవహరించారు. తెలుగు భాషోద్యమ సమితి దామోదరం, బాలోత్సవ్ నెల్లూరు మునిలక్ష్మి, ఓ వెంకట రమణ, ఈశ్వరిలు కార్యక్రమం నిర్వహించారు. పద్యం పోటీల్లో ఏర్పేడు రేణిగుంట ప్రాంతాల్లో రెండు వందల అరవై మంది విద్యార్థులు పాల్గొన్నారు.

మానసిక ప్రశాంతతే ఆరోగ్యం

స్విమ్స్‌లో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ

శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) సైకియాట్రీ విభాగం ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి ఆడిటోరియం వద్ద మంగళవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్. ఆర్. వి కుమార్, డీన్ డాక్టర్. అల్లాడి మోహన్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాదిపతి డాక్టర్. నాగరాజు, సైకియాట్రీ విభాగాధిపతి డాక్టర్. గణేష్ కుమార్, కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ డాక్టర్. సుధారాణి, కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ప్రిన్సిపల్ డాక్టర్. మాధవి ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా స్విమ్స్ డైరెక్టర్ మాట్లాడుతూ ఒక వ్యక్తి జీవితంలో, సమాజంలో మానసిక ఆరోగ్య ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి, ప్రోత్సహించడానికి జరిగే ముఖ్యమైన ఆరోగ్య అవగాహన కార్యక్రమమని అన్నారు. ఈ సంవత్సరం 2023, ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం థీమ్ మానసిక ఆరోగ్యం సార్వత్రిక మానవ హక్కు అవగాహన కల్పించడానికి, జ్ఞానాన్ని మెరుగుపరచడానికి, సార్వత్రిక మానవ హక్కుగా ప్రతి ఒక్కరి మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించే, రక్షించే చర్యలను నడపడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ కషి చేయాలనీ పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు మానసిక ఆరోగ్యం గురించి అవగాహన వ్యాస రచన పోటీలను పెట్టి విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. వెంకటరామిరెడ్డి, డాక్టర్.కళావత్, డాక్టర్. శ్రీహరి, డాక్టర్. భాగ్యలక్ష్మి, సైకియాట్రీ వైద్యులు డాక్టర్. దుర్గాంజలి, డాక్టర్. నిరోషా, డాక్టర్. భావన పాల్గొన్నారు. వైద్య విద్యార్థులు, నర్సింగ్ పారా మెడికల్ విద్యార్థులు ఎస్వీఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గణాంకాల ప్రకారం ప్రతి ఎనిమిది మందిలో ఒకరు మానసిక సమస్యతో బాధపడుతున్నారని, శారీరక ఆరోగ్యం కన్నా మానసిక ఆరోగ్యం అతి ముఖ్యమైన అంశంగా పరిగణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి.వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు (అడ్మిన్) డాక్టర్ సునీత (అకాడమిక్), డాక్టర్ జాహ్నవి, డాక్టర్ భారతి, డాక్టర్ కవిత, పీజీ, యూజీ వైద్య విద్యార్థులు, డి అడిక్షన్ సెంటర్ కౌన్సిలర్లు, డాక్టర్ ముకుంద నాయుడు, డాక్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రతిభా వంతులను గౌరవించాలి : సీనియర్ సివిల్ జడ్జి

పుత్తూరు టౌన్ : ప్రత్యేక ప్రతిభావంతులను గౌరవించాలని, వారిని హేళన చేయరాదని పుత్తూరు మండల న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షులు, సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌సి రాఘవేంద్ర పేర్కొన్నారు. ప్రపంచ మానసిక ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా ఎన్జీవో కాలనీలోని మదర్‌థెరిస్సా ప్రత్యేక పాఠశాలలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ప్రత్యేక ప్రతిభావంతులు ఉచిత న్యాయ సహాయానికి అర్హులని తెలిపారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కటారి శివయ్య పాల్గొన్నారు.

వయోవృద్ధులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి : డాక్టర్ వనజాక్షమ్మ

క్యాంపస్ : జీవిత చరమాంక దశలో వయోవద్ధులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని కార్డియాలజీ విభాగం సీనియర్ ఆచార్యులు డాక్టర్ వనజాక్షమ్మ పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని గహ విజ్ఞాన శాస్త్ర విభాగానికి అనుబంధంగా ఉన్న ఎస్వీ ల్యాబొరేటరీ నర్సరీ స్కూల్లో " గ్రాండ్ పేరెంట్స్ డే" (వయోవద్ధుల దినోత్సవం) జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపిల్లల కైనా, వయవద్ధులకైనా తమ ఆరోగ్య సంరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని అన్నారు. వయోవద్ధులు తాము తీసుకునే ఆహారంలో సమతుల్యత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చు అన్నారు. వయోవద్ధులు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలని వివరించారు. విచ్చేసిన అవ్వ,తాతలకు మ్యాజికల్స్ చైర్స్, మెమరీ ఆటలు, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. హోం సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కోలా మంజుల, డాక్టర్ ఆర్‌కె అనురాధ, ఆచార్య సుచరిత, డాక్టర్ స్వరూప రాణి, నీరజ, సింధుజ, నర్సరీ స్కూల్ టీచర్లు సుదర్శనమ్మ, రాధిక పాల్గొన్నారు.

పూజలు, ప్రార్థనల్లో టిడిపి శ్రేణులు

శ్రీకాళహస్తి నిరసనలో బొజ్జల సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి, యంత్రాంగం

స్కిల్ డెవలప్మెంట్ కేసులో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు వెంటనే విముక్తి కలగాలని వేడుకుంటూ ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మంగళవారం శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బిక్షాల గాలిగోపురం వద్ద తెలుగుదేశం శ్రేణులతో కలసి 1,008 కొబ్బరి కాయలు కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నైపుణ్యాభివద్ధిలో ఒక పైసా అవినీతి జరగక పోయినా రాజకీయ కక్షతో చంద్రబాబునాయుడుపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టించి జైలుకు పంపారన్నారు. చంద్రబాబు హయాంలో అభివద్ధి తప్ప... అవినీతి ఎక్కడా జరగలేదన్నారు. కడిగిన ముత్యంలా చంద్రబాబు జైలు నుంచి బయటకు వస్తారన్నారు. చంద్రన్న చల్లని పాలన మళ్లీ రావాలని... అందుకు ప్రజలందరూ సహకరించాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు దశరథాచారి, కాసరం రమేష్, మిన్నల రవి, వజ్రం కిషోర్, సిద్ధులయ్య, ఆర్ముగం, అస్మత్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో.. చెన్నూరులోని యహోవా నిస్సి ప్రార్థనా మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మాజీ ఎంఎల్ఎ డాక్టర్ పాశం సునీల్‌కుమార్, తిరుపతి పార్లమెంట్ క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, పాస్టర్ జయరాజ్ పాల్గొన్నారు. పుత్తూరు టౌన్‌లో... పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ ధనపాల్ ఆధ్వర్యంలో ఆరేటమ్మ గుడిలో 101 కొబ్బరికాయలు కొట్టారు. ఎన్జీవో కాలనీలోని ఈద్గా మసీదులో ప్రార్థనలు చేశారు. టిడిపి మైనార్టీ సోదరులు రఫీ అహ్మద్, నబీ మస్తాన్, ఖాజాపీర్ పాల్గొన్నారు

16నుంచి ఈవీఎంల ఫస్ట్ లెవల్ చెకింగ్ : కలెక్టర్

ప్రజాశక్తి-తిరుపతిటౌన్

ఈనెల 16 నుండి ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెక్ (ఎఫ్.ఎల్.సి) కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ ఎస్ ఎస్ ఆర్ 2024 పై సమావేశమయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంల పనితీరుకు సంబంధించి ఎఫ్.ఎల్.సి అన్నది ఓటింగ్ యంత్రాల అనుసంధానం చాలా ముఖ్యమైన అంశమని, రాజకీయ పార్టీల భాగస్వామ్యం ఎంతో కీలకం అన్నారు. జిల్లాకు ఇప్పటివరకు బ్యాలెట్ యూనిట్లు 6780, కంట్రోల్ యూనిట్లు 4270, వివి పాట్ లు 6450 అంది స్కానింగ్ చేపట్టామని తెలిపారు. డిఫెక్టివ్ ఈవీఎంల వివరాలు రాజకీయ పార్టీలకు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈవీఎంల ఎఫ్ఎల్ సి తర్వాత రాండమైజేషన్ చేస్తామని, వాటి భద్రత అంశంలో ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల మేరకు రాజకీయ పార్టీల సమక్షంలో సీల్ వేయడం జరుగుతుందని తెలిపారు.

సమతుల్య పోషకాహార పాత్ర కీలకం

ప్రజాశక్తి-తిరుపతిటౌన్

స్క్రీన్లు, డిజిటల్ పరికరాలు తప్పని సరి అయిన ప్రపంచంలో, మంచిగా కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కంటే ముఖ్యమైనది ఏదీ లేదని హెర్బాలైఫ్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ ఖన్నా తెలిపారు. అక్టోబరు 12న ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ, సమతుల్య పోషణ, కంటి ఆరోగ్యం మధ్య సంబంధాన్ని అన్వేషించడానికి ఇది సరైన సందర్భమన్నారు.

ఆచార్య ప్రదీప్ కుమార్ సేవలు మరువలేనివి

క్యాంపస్ : సివిల్ ఇంజనీరింగ్ ఆచార్యులుగా ఆచార్య ఎం జి ఎన్ ప్రదీప్ కుమార్ వివిధ పదవులలో విశేష సేవలు అందించాచారని ఆచార్యులు ప్రభాకర్ పేర్కొన్నారు. విశ్రాంత ఆచార్యులు జిఎన్.ప్రదీపక్షకుమార్ అక్టోబర్ 8న మృతిచెందారు. ఎస్వీయూ రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ ఆఫీసు ఆవరణలో మంగళవారం సంతాపసభ జరిగింది. ప్రదీప్‌కుమార్ సేవలను వివరించారు. 1985లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరి అంచెలంచెలుగా వివిధ పదవుల్లో అత్యుత్తమ సేవలు అందించారన్నారు. అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పాపారావు, మాజీ ఈసీ మెంబర్ ఆచార్య హనుమంతరావు, ఆచార్యులు సత్తార్, దామోదరనాయుడు, వేంకటచలపతి పాల్గొన్నారు.

పవిత్రోత్సవాలు ప్రారంభం

క్యాంపస్ : అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి తోమాలసేవ, అర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో రమేష్, సూపరింటెండెంట్ శ్రీవాణి, కంకణ బట్టర్ తిప్పయాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కోటకు ఊపిరితిత్తుల డాక్టర్ రాక

కోట : కోట మండలం ఎన్ సీ ఆర్ నగర్ లో ఉన్న జనతా క్లినిక్ సెంటర్ వద్దకు నెల్లూరు మెడికవర్ ఆసుపత్రి నుండి ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ కాటంరెడ్డి.కౌషిక్ రెడ్డి బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అందుబాటులో ఉంటారని జనతా క్లినిక్ డాక్టర్ జగదీష్ తెలిపారు.ఈ సందర్బంగా డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ శ్వాసకోశ సమస్యలు, దీర్ఘకాలిక ఊపిరి తిత్తుల సమస్య, ఊపిరితిత్తుల్లో నెమ్ము, ఎలర్జీ, ఆస్తమా,టీబి,క్షయ, గురకవ్యాధి, స్లీప్ డిజార్డర్స్, ఫ్లురల్ ఎఫ్యూషన్స్,న్యూమోథోరాక్స్ లాంటి వ్యాధి లక్షణాలు ఎవరికైనా ఉంటే తక్షణమే కోట కు వచ్చే సంబందించిన డాక్టర్ వద్ద చికిత్స చేసుకుని నిర్ధారణ చేసుకుని సకాలంలో మందులు వాడే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ అవకాశం ప్రతినెలా రెండవ బుధవారం కోట జనతా క్లినిక్ సెంటర్ నందు అందుబాటులో ఉంటుందని ఆయన తెలియజేశారు.

దళితుల భూమి 'ఆన్‌లైన్'లో కబ్జా

ప్రజాశక్తి- బాలాయపల్లి

చెట్టుపుట్ట కొట్టి సంవత్సరాల తరబడి సాగుచేసుకుంటూ తమ అనుభవంలో ఉన్న భూములను ఆన్‌లైన్‌లో పెత్తందారులకు కట్టబెట్టారని బాధితులు వాపోయారు. వెంకటగిరి - బాలాయపల్లి ఉమ్మడి మండలంలోని కోటంబేడు గ్రామంలో 1982లో ఎస్సీ, ఎస్టీలకు పట్టాదాసు పుస్తకాలతో సహా ప్రభుత్వం భూపంపిణీలో అందజేసింది. అప్పటినుంచి వర్షాధార పంటలు సాగు చేసుకుంటూ వీరు జీవనం సాగిస్తున్నారు. అయితే ఆన్‌లైన్‌లో తమ భూములను పెత్తందారుల పేరుతో మార్పు చేసి కబ్జా చేశారని వాపోయారు. తమకు పట్టాలు ఇచ్చిన భూములను ఈశ్వర్‌రెడ్డి, బలరామిరెడ్డి, రేవతమ్మ, శ్రీనివాసులురెడ్డి, మరికొంతమంది రైతుల పేర్లతో ఆన్‌లైన్‌లో రెవెన్యూ అధికారులు ఎక్కించి తమ పొట్టగొట్టారని వాపోయారు. తమ పొలాలు తమకు స్వాధీనం చేయకపోతే నిరాహారదీక్షలు చేపడతామని హెచ్చరించారు.

పాఠశాలలో 'జగనన్న గోరుముద్ద' తనిఖీ

పుత్తూరు టౌన్ : జగనన్న గోరుముద్ద పథకాన్ని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మున్సిపల్ కమిషనర్ కెఎల్ఎన్ రెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. మెనూలో ఏఏ ఆహార పదార్థాలు అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. జూనియర్ కళాశాలలో 300 మంది బాలికలకు శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్‌బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ విద్యార్థులు పారిశ్రామికవాడ సందర్శన

పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల తతీయ సంవత్సరం విద్యార్థులు పారిశ్రామిక వాడను మంగళవారం సందర్శించారు.కామర్స్ విభాగంలోని బికాం విద్యార్థులు నారాయణవనం సమీపంలోని తీసాఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని సందర్శించారు. పాఠ్యగ్రంథాలలో చదివిన అంశాలు, ప్రాక్టికల్‌గా నిజ జీవితంలో విషయాలను కంపెనీ మేనేజర్ ఎం.మురగేశ్ వివరించారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అధ్యాపకులు డాక్టర్ జి.తిరుమలయ్య, ఎ.దేవకి, వాసవి, జి.గంగయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

ఐఐటీలో ముగిసిన వర్క్ షాప్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

మెరుగైన ప్రజా జీవన విధానాలపై స్థానిక ఐఐటీలో 'సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ స్కీమ్స్ అండ్ పాలసీస్', 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్' సంయుక్తంగా నిర్వహించిన వర్క్ షాప్ మంగళవారంతో ముగిసింది. పేదరికం నిర్మూలన, ఆరోగ్యం, సంక్షోభ నిర్వహణ, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌లో సాంకేతికత వినియోగం, ప్రాథమిక, ఉన్నత విద్యలో నైపుణ్యాలను పెంపొందించడం వంటి ప్రాథమిక విధాన సమస్యలపై నిపుణులైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇండియా విజన్-2047 పై లఘు ప్రదర్శన చేశారు. అనంతరం వర్క్ షాప్ లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిపికెట్లు అందజేశారు.

పనివేళల్లో లేకుంటే కఠిన చర్యలు : కమిషనర్

తిరుపతి టౌన్ : కార్యాలయ పనివేళల్లో సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఎవరైనా పని వేళల్లో లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరపాలక సంస్థ పరిధిలోని కెనడీ నగర్ లో గల 12, 13 వార్డు సచివాలయాలను మంగళవారం మధ్యాహ్నం కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది కొంతమంది మాత్రమే ఉండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది పని వేళల్లో ఖచ్చితంగా కార్యాలయాల్లో

ఉండాలన్నారు. ప్రజల నుండి వచ్చే సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల ప్రకారం సరైన సమయానికి సిబ్బంది అందరూ కార్యాలయాలకు హాజరు కావాలని అన్నారు. అందరూ ఖచ్చితంగా బయో మెట్రిక్ ద్వారా హాజరు నమోదు తప్పక చేయాలన్నారు. విధులకు హాజరు అయ్యే వారు తప్పకుండా యూనిఫామ్ వేసుకుని రావాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అక్కడే ఉన్న డి అడిక్షన్ సెంటర్ (మత్తు వ్యసనపరుల నిర్మూలన కేంద్రం) ను కమిషనర్ పరిశీలించారు. ఈ కేంద్రం ద్వారా ఎంతమంది చికిత్స పొందుతున్నారు, మత్తు వ్యసనపరులు కేంద్రానికి ఎలా వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రం ద్వారా మరింత మెరుగైన వైద్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన ఉండాలి

క్యాంపస్ : ఎస్వీ యూనివర్సిటీలోని మహిళా అధ్యయన కేంద్రం, విస్తరణ కేంద్రం, బిసిడిఈ డైరెక్టర్ ఆచార్య కే. సుధారాణి ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి డిగ్రీ, పీజీ కళాశాలలో "మహిళలు, పిల్లలకు గల చట్టపరమైన రక్షణలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్వీడబ్ల్యు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహదేవమ్మ మాట్లాడుతూ చట్టపరమైన విషయాలను మహిళలు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం అన్నారు. ముఖ్యవక్త మహిళా విశ్వ విద్యాలయం లా విభాగాధిపతి డాక్టర్ మాధురి పరదేశి మాట్లాడుతూ మహిళలు, పిల్లలకు చట్టపరమైన రక్షణకు భారత రాజ్యాంగంలోనే బీజం పడింది అన్నారు. దీనికి ఎంతో మంది మహిళలు కషి చేశారన్నారు. అంబేద్కర్ లా కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. ప్రభాకరన్ మాట్లాడుతూ మహిళలందరూ చట్టపరమైన రక్షణను గురించి తెలుసుకోవడమే కాకుండా, దిశా యాప్ లాంటి వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమ సమన్వయకర్తగా ఆచార్య సుధారాణి మాట్లాడుతూ భారత రాజ్యాంగం, చట్టాలు స్త్రీల భద్రతకు, స్వేచ్ఛకు ఎంతో ప్రాధాన్యాన్ని ఇచ్చాయన్నారు. మహిళలు టెక్నాలజీని సరైన విధంగా వాడుకుంటే ఇబ్బందులను అధిగమించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్రం అధ్యాపకులు రమణ, వి.జగదీశ్వరి, రాజరాజేశ్వరి, శ్రీలత కిషోరి, సునీత, ఎస్వీ డబ్ల్యు కాలేజ్ అధ్యాపకులు డాక్టర్ కే. విజయ్ కుమారి, డాక్టర్ సి. అరుణకుమారి, డాక్టర్ శ్రీనాథ్, కే.సాయికుమారి పాల్గొన్నారు.

విలేకరి సుధీర్‌కు మాతృవియోగం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

'ప్రజాశక్తి' తిరుపతి (మంగళం) విలేఖరి ఆర్. సుధీర్ మాతమూర్తి ఆర్. లక్ష్మి మంగళవారం సాయంత్రం మతి చెందారు. మంగళంలో నివాసం ఉంటున్న ఆమెకి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చెన్నయ్‌లో చికిత్స తీసుకుంటున్నారు. పరిస్థితి విషమించడంతో మతి చెందారు. బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఆర్.లక్ష్మి మృతికి 'ప్రజాశక్తి' మేనేజర్ సిఎస్ ప్రసాద్, డెస్క్ ఇన్‌ఛార్జి ఎ.వనజ, బ్యూరో వళిగళం గోపి, సిపిఎం, సిఐటియు జిల్లా కార్యదర్శులు వందవాసి నాగరాజు, కందారపు మురళి సంతాపం ప్రకటించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

డాక్టర్ కమ్యూనిటీ పేరు నిలబెట్టాలి : మేయర్ శిరీష

ప్రజాశక్తి- రేణిగుంట

ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థులు డాక్టర్ కమ్యూనిటీ పేరును నిలబెట్టాలని తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష కోరారు. మంగళవారం విమానాశ్రయం మార్గంలోని శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో మొదటి సంవత్సరం 2023- 24వ బ్యాచ్ వైట్ కోట్ శిరోమణి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష విచ్చేశారు. కొత్తగా కళాశాలలో చేరిన ఎంబిబిఎస్ విద్యార్థులు సొసైటీకి తమ విలువైన సేవలను అందజేసి డాక్టర్స్ కమ్యూనిటీ పేరు నిలబెట్టాలని కోరారు. కళాశాల సీఈఓ డాక్టర్ తిరుపతి పాణిగ్రాహి మాట్లాడుతూ మెడికోస్ అందరికీ తమయొక్క గోల్ ని అందుకోవడానికి తన జీవితాన్ని ఒక ఉదాహరణగా తీసుకోవాలన్నారు. దీనిని సాధించడానికి ఒక్కో మెట్టు ఎక్కుతూ విజయం

సాధించాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హెచ్ఆర్ డాక్టర్ నాగరాజు, మేయర్ గురించి మాట్లాడుతూ ఒక స్త్రీ మూర్తిగా ఒక గృహిణిగా ఒక వైద్యురాలిగా ఒక మేయర్ గా అత్యున్నత సేవలు అందిస్తున్న మేయర్ ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు అందరూ ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రంలో కళాశాల ట్రస్టీ సతీష్, కళాశాల డీన్ డాక్టర్ ఏ.సుధాకర్ రెడ్డి, జేఈవో డాక్టర్ నవీన్ కుమార్ రెడ్డి, మైక్రోబయాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ప్రేమనాథం పాల్గొన్నారు.

మినీ గురుకులంలో సామూహిక జన్మదిన వేడుకలు

గూడూరు టౌన్ : పట్టణంలోని ఏ.పి.టి.డబ్ల్యు.ఆర్ మినీ గురుకుల పాఠశాల నందు మంగళవారం శ్రీ కష్ణ సేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో 10 మంది విద్యార్థినుల జన్మ దిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా క్రమం తప్పకుండా సామూహిక జన్మదినాలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం పది మంది విద్యార్థినుల చేత భారీ కేక్ ను కట్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం రోటరీ వెస్ట్ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్టపడి చదివి భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అక్షాంక్షించారు. ఈ కార్యక్రమంలో రోటరీ వెస్ట్ క్లబ్ మాజీ అధ్యక్షుడు ధనుంజయ రెడ్డి , సిద్దా రెడ్డి , జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సూర్యనారాయణ , మీని గురుకులం హెడ్ మాస్టర్ ప్రియాతి మేరీ పాల్గొన్నారు.

మహిళా వర్సిటీ అన్ని రంగాల్లో ముందంజ : విసి

ప్రజాశక్తి - క్యాంపస్ : మహిళా వర్సిటీ అన్ని రంగాల్లో ముందంజగా ఉందని విసి ఆచార్య భారతి పేర్కొన్నారు. క్వాలిటీ అషువ్యూరియన్ సెల్, ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వారు నిర్వహించిన రసాస్వద ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్

సెలబ్రేషన్స్ అను కార్యక్రమం విజయవాడలో జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి భారతి, ఐక్యఏసి సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ టి.త్రిపురసుందరి, వెంకటకష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, కాలేజెస్ నాక్, ఎన్ఐఆర్ఎఫ్ లలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఏ ప్లస్, ర్యాంకింగ్లో సమున్నత స్థానం సంపాదించిన విద్యా సంస్థలను అభినందించటం, ప్రోత్సహించటం జరిగింది. హోటల్ ఫార్చ్యూన్ మురళి పార్క్ లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ హాజరయ్యారు. కార్యక్రమంలో హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రొఫెసర్ జె శ్యామలరావు, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ హేమ హేమచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ రామ్మోహన్, వైస్ చైర్మన్ ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

నాయుడుచెరువు కండ్రిగలో రెవెన్యూ దాడులు

బాలాయపల్లి : తెల్లరాయిని అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో నాయుడుచెరువు కండ్రిగ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించారు. అక్రమంగా తవ్వకాలు చేస్తున్న జేసీబీని, ఇటాచ్‌ను స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించినట్లు తహశీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. అక్రమంగా తెల్లరాయిని లోడినట్లు తమ దృష్టికి వస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దాడుల్లో ఇన్‌స్పెక్టర్ పూర్ణ, విఆర్ఓ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

దోపిడీ దొంగ అరెస్టు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

రాత్రిపూట ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్న కరుడుగట్టిన నిందితున్ని అదుపులోకి తీసుకొని, అతని నుంచి 64 గ్రాముల బంగారు నగలు, 2 కేజీల బరువైన వెండి వస్తువులు, లాప్ టాప్ స్వాధీనం చేసుకున్నట్లు క్రైమ్ ఎస్పీ విమల కుమారి తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి నగరం, రేణిగుంట, తిరుచానూరు, తిరుపతి గ్రామీణ ప్రాంతాలలో తరచుగా జరుగుతున్న దొంగతనముల పై నిఘా ఉంచి, దొంగలను పట్టుకోవలసిందిగా తిరుపతి జిల్లా ఎస్పీ.పరమేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు గట్టి చర్యలు చేపట్టామన్నారు. అందులో భాగంగా 150 బైపాస్ రోడ్డు ఎంఆర్‌పల్లి సర్కిల్ వద్ద పోలీసులు అనుమానాస్పదంగా తిరుగుతున్న ఏ. నరేష్ (34)ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. పాత నేరస్తుడు అయిన ఇతను తిరుపతి పరిసరాల ప్రాంతాల్లో రాత్రిపూట తాళం వేసిన ఇంటిలో చోరీలకు పాల్పడే వారిని విచారణలో వెలడైందన్నారు. రొంపిచర్ల మండలం దద్దుల వారి పల్లికి చెందిన ఇతను, ప్రస్తుతం లీలామహల్ సమీపంలోని గోవింద్ నగర్ లో కాపురం ఉంటున్నారని వెల్లడించారు. గతంలో చోరీలకు పాల్పడుతూ పోలీసులు పట్టుబడి కడప జైల్లో సైతం శిక్షణ అనుభవించారని పేర్కొన్నారు. అతని వద్ద నుంచి ఐదు లక్షల 50 వేల రూపాయలు విలువగల నగలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితుడు అరెస్టు సొత్తు స్వాధీనానికి సహకరించిన పోలీస్ సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో డిఎస్పి రవికుమార్, సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు

జాతీయ స్థాయి వర్క్‌షాప్‌లో 'నారాయణ' ప్రతిభ

ప్రజాశక్తి - గూడూరు టౌన్

గూడూరు పట్టణం లోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో జె.ఎన్.టి.యు.ఏ పులివెందుల కళాశాల యంత్ర - 2К23 మూడు రోజుల జాతీయ స్థాయి సాంకేతిక వర్కుషాపు నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో త్రీ డి ప్రింటింగ్ డ్రోన్ టెక్నాలజీ , ఎలక్ట్రికల్ వెహికల్స్ అనే వర్క్ షాప్ ల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పదిహేను మంది ఎన్.ఈ. సి.జి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ జాతీయస్థాయి క్విజ్ పోటీ లో మెకానికల్ థర్డ్ ఇయర్ విద్యార్థి బి.రామ్ గౌతమ్ ద్వితీయ స్థానం సాధించారు. ఎలక్ట్రికల్ వెహికల్స్ అనే వర్క్షాప్ నందు మెకానికల్ థర్డ్ ఇయర్ విద్యార్థి ఎస్ కె.సాహీర్ జె. ఎన్. టి యు అనంతపురం పరిదిలో ఆరవ స్థానం లో నిలిచారు .ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రవిప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులను అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.కె. విశ్వక్సేన రెడ్డి , మెకానికల్ హెచ్. ఓ. డి డా. బి.వి కష్ణయ్య , ఏవో . కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి రూరల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుర్గసముద్రం నందు నిర్వహించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్ -17 వాలీబాల్ క్రీడా విభాగంలో తిరుపతి జిల్లా. బుచ్చినాయుడు కండ్రిగ మండలంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బి. ఎన్ .కండ్రిగ విద్యార్థి మణికంఠ (పదవ తరగతి) రాష్ట్రస్థాయి వాలీబాల్ స్కూల్ గేమ్స్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కడపలో జరగనున్న పోటీల్లోనూ ప్రతిభచాటారు. విద్యార్థిని ప్రధానోపాధ్యాయులు కె.రమణయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు కిషోర్‌కుమార్, మస్తానయ్య తదితరులు అభినందించారు.

కేశవరెడ్డి విద్యాసంస్థల్లో జోనల్‌మీట్

రేణిగుంట : మామండూరులోని కేశవరెడ్డి విద్యాసంస్థల్లో జోనల్‌మీట్-2023ని ప్రారంభించారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల నుంచి దాదాపు వెయ్యి మంది క్రీడాకారులు పాల్గొంటారని విద్యాసంస్థల చైర్మన్ కేశవరెడ్డి తెలిపారు. జోనల్ మీట్‌లో గెలుపొందిన వారు త్వరలో హైదరాబాద్‌లో జరగనున్న సెంట్రల్ మీట్‌లో పాల్గొంటారని చెప్పారు. విద్యార్థులకు క్రీడల ద్వారా ఆసక్తి, అభిరుచి, అన్వేషణ శక్తి పెరుగుతాయన్నారు. క్రీడలు విద్యార్థికి ఎంతో అవసరమని, శారీరక మానసిక దృఢత్వానికి గొప్ప చికిత్సని అన్నారు. గెలవాలనే పట్టుదల, గెలుస్తానన్న ఆత్మవిశ్వాసం విద్యార్థికి మెండుగా కలుగుతాయన్నారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు రెయిన్బో విద్యార్థులు

ప్రజాశక్తి -రేణిగుంట

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు రెయిన్బో విద్యార్థులు ఎంపికయ్యారు. బాల బాలికల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి కరాటే పోటీల్లో రైన్బో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. తిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన అండర్ 14, 17 బాల బాలికల స్కూల్ ఫెడరేషన్ జిల్లాస్థాయి కరాటే పోటీల్లో రెయిన్బో విద్యాసంస్థల విద్యార్థులు శశాంక్ అండర్ 14 విభాగంలో 70 కేజీల క్యాటగిరి లో గోల్డ్ మెడల్ సాధించారు. అండర్ 17లో 70 కేజీల విభాగంలో సాజిద్ గోల్డ్ మెడల్, అండర్ 17 విభాగం 66 కేజీల కేటగిరిలో శ్యామ్ నరసింహ గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కరాటే పోటీల్లో రెయిన్బో విద్యార్థులను తీర్చిదిద్దిన కరాటే మాస్టర్ కుమార్ ను రెయిన్బో విద్యాసంస్థల అధినేత అతావుల్లా ఖాన్ అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో చురుగ్గా ఉండాలన్నారు.

బహిరంగ ప్రకటన

గౌరవనీయ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు - శ్రీకాళహస్తి

O.S. NO. 362 / 2023

BETWEEN :

బి. ఝాన్సిరాణి W/o. లోకనాధం D/o లేట్ యమ్. రమేష్‌బాబు ....వాది

And :

1. యమ్. ధనలక్ష్మి W/o. యమ్. రమేష్‌బాబు,
2. యమ్. లతారాణి D/o లేట్ యమ్. రమేష్‌బాబు ....ప్రతివాదులు

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నాక్లయింటు అయిన బి. ఝాన్సిరాణి, వారి తండ్రి లేట్ యమ్. రమేష్ బాబు చనిపోయిన తర్వాత వారి యొక్క ఉమ్మడి కుటుంబ ఆస్థులైన 1). పాత డోర్. నెం. 5-479, కొత్త డోర్ నెంబర్ 5-762, 2). పాత డోర్.నెం.5-480, కొత్త డోర్. నెం.5-763, ఎమ్.జి.వీధి, శ్రీకాళహస్తి టౌన్ మరియు 3). డోర్‌నెం. 8-223(1), కైకాలవీధి, కొత్తపేట, శ్రీకాళహస్తిలో గల జాగాల పైన తనకు రాగల 1/3 వంతు భాగాన్ని కోరుతూ వారి తల్లి యమ్. ధనలక్ష్మి చెల్లి లతారాణి పై భాగపరిష్కార దావావేసియున్నారు. గౌరవ కోర్టు వారు పై తెలిపిన మూడు ఆస్థులపై ఏలాంటి కొనుగోలు, అమ్మకాలు, పరాధీనాలు వంటి పత్రాలు చేయరాదని ఇంజక్షన్ ఉత్తర్వులు పొందియున్నారు. కావున యావన్మందికి తెలియపరచడం ఏమనగా పై తెలిపిన 3 ఆస్థులపైన ఏలాంటి లావాదేవీలు జరిపినయెడల, అన్యాక్రాంతాలు చేసిన యెడల చెల్లనేరవని మరియు అట్లు చేసినయెడల నా క్లయింటు తీసుకొనుబోవు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని తెలియపరస్తున్నాము.

ఇట్లు,
ఆరూరు సుధాకర్, బి.ఎ.,బి.ఎల్.,
యమ్. హేమంత్ కుమార్,
యస్.కె.అల్తాఫ్ బాషా,
కె. షణ్ముగం,
ఆరూరు వంశీ మోహన్ కృష్ణ,
న్యాయవాదులు - శ్రీకాళహస్తి.
సెల్ : 9440425335, 8309941603.

'జగనన్న సురక్ష'లో 334 ఓపిలు

ప్రజాశక్తి -తొట్టంబేడు, యంత్రాంగం

మండలంలోని గుండేలిగుంట గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న చోడవరం, గుండేలిగుంట గ్రామాలలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గుండేలిగుంట హై స్కూల్ లో ఎంపిడిఓ సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ మెడికల్ క్యాంపులో 334ఓపీలు వచ్చాయి. అనంతరం రోగులకు మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చోడవరం సర్పంచ్ రమణారెడ్డి, గుండేలిగుంట సర్పంచ్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.

పుత్తూరు టౌన్‌లో... వడమాలపేట

మండలం తిరుమల సచివాలయంలో మంత్రి ఆర్‌కె పాల్గొన్నారు. 500మందిని ఎంపిక చేయగా 112 మంది వైద్యపరీక్షలు చేయించుకున్నారు. వెలుగు పథకం కింద ఆరుగురికి కంటి అద్దాలను అందించారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు 72 మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి విజయలక్ష్మి పాల్గొన్నారు. **పెళ్లకూరులో...** కానూరు రాజుపాలెం గ్రామంలో వైస్ ఎంపిపి సుధారాణి, పెన్నేపల్లి గ్రామ సర్పంచి కుదిరి లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపిడిఒ సురేష్‌బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ రూపసాయి, డాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు. **పిచ్చాటూరులో..** గోవర్ధనగిరి సచివాయ పరిధిలో జరిగింది. ఎంపిడిఒ శ్రీనివాసులు, తహశీల్దార్ మధుసూదన్‌రావు పాల్గొన్నారు. కంటిఅద్దాలను ఉచితంగా అందజేశారు. బిఎన్ కండ్రిగలో.. పార్లపల్లి సర్పంచి చలపతి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఉచితంగా ఏడు రకాల పరీక్షలు చేసి మందులు అందజేశారు. మండల మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మాధవి, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IST ADDITIONAL JUNIOR CIVIL JUDGE OF TIRUPATI
I.A. NO. 1346/2021
O.S. NO.1188/2021

Padakula Nadamuni Reddy ... Petitioner / Plaintiff
Vs.
M.Gopala Krishna & 2 Others ... Respondents / Defendants

SUIT SUMMONS & IA NOTICE TO DEFENDENT NO.2 / RESPONDENT NO.2

D2/R2) M.Divya D/o. M.C.Gopala Krishna d.No. 18-8-73/B, Madhura Nagar, Tirupati,

Please take notice that the Petitioner / Plaintiff filed the above petition in the Honourable Court and it is Posted to 16.10.2023 for your appearance before the above said court. If you have got any objection, you may appear before the above court on 16.10.2023 at 10.30 am either in person or through an advocate and file your objections. If you fail to do so, the matter will be decided exparte.

Hearing Date: 16.10.2023

PALAPATI MAHESWARA REDDY,
Advocate, Tirupati, Cell: 9393622675

IN THE COURT OF THE Prl. SENIOR CIVIL JUDGE COURT OF TIRUPATI
H.M.O.P : 63 / 2022

BETWEEN :
B. Siva Krishna .....Petitioner
And :
D. Himarupa .....Respondent

NOTICE TO THE RESPONDENT

To:
D. Himarupa, W/o. Siva Kumar,
B.C. Colony, Bakrapet,
Chinnagotigallu Mandal,
Chittoor District.

Please take notice that the petitioner has filed the above petition against you and it is posted to 20-10-2023 for your appearance before this Hon'ble court. If you gat any objection to allow the above petition you can appear before the above Hon'ble court at 10.30 am on 20-10-2023 either in person or through your advocate and file your objection if any. If you fail to appear before the above Hon'ble court on the above date the above petition will be decided exparte.

Hearing date : 20-10-2023 at 10.30am.
B. Usha Kiran, B.A., B.L.,
Advocate, Tirupati.

గూడూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P. NO. 102 / 2022

చందా యశోద ....పిటిషనరు
Vs
చందా మధు, S/o. చిన్న మహానంది, తొలిమిట్ట, వెంకటగిరి టౌన్, తిరుపతి జిల్లా. ....రెస్పాండెంటు

పై నెంబరులోని పిటిషనరు, రెస్పాండెంటు నుండి విడాకులు కోరుచూ పై పిటిషన్ దాఖలు చేసినందున రెస్పాండెంటు నోటీసుకు గాను తేది.20-10-2023న వాయిదా వేసియున్నారు. కావున పై నెంబరు పిటిషన్ విషయమై రెస్పాండెంటుకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు ఎదుట పై తేదిన ఉదయం 10.30 గం॥లకు హాజరై తెలుపుకోవలసినది. లేని యెడల ఎక్సేపార్టీగా తీర్మానించబడును.

ఇట్లు,
టి. రఘురామి రెడ్డి,
పిటిషనరు తరపున న్యాయవాది, గూడూరు.